చైర్మన్ కార్యాలయం
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

Rc. No. 247/R & T/Rect.2/2016

తేదీ : 16.02.2017

# పత్రికా ప్రకటన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి పోలీసు రిక్రూట్‌మెంటు బోర్డు వివిధ పోస్టులను భర్తీ చేయడానికి అనేక నోటిఫికేషన్లు జారీ చేసింది. ఫైనల్ రాతపరీక్షలు, ఫలితాల తర్వాత ఎంపికైన వారి జాబితా ప్రకటించడం జరుగుతుంది. క్రింద ఫలితాలకు సంబంధించి వివరాలు ఇచ్చాము:

| క్ర.సం | పోస్టు | ఫైనల్ రాతపరీక్ష | సెలెక్షన్ లిస్టు ప్రకటన |
|---|---|---|---|
| 1 | యస్.ఐ.(కమ్యునికేషన్స్) & ఏ.యస్.ఐ (ఎఫ్‌పీబి) | 18.11.2016 & 19.11.2016 | 10.2.2017 |
| 2 | పి.సి.(కమ్యునికేషన్స్) | 29.01.2017 | 21.02.2017 (రావచ్చు) |
| 3. | పి.సి.(సివిల్ & ఏ.ఆర్) & వార్డర్ | 22.01.2017 | 27.02.2017 (రావచ్చు) |
| 4 | యస్.ఐ.(సివిల్/ఏ.ఆర్./ఏపియస్‌పి/యస్ఏఆర్ సిపిఎల్) డిప్యూటీ జైలర్ & అసిస్టెంట్ మాట్రన్ | 18.02.2017 & 19.02.2017 | 20.03.2017 |
| 5 | పి.సి.(డ్రయివర్ & మెకానిక్) | మార్చి 2017 రెండవ వారంలో రావచ్చు | మార్చి 2017 చివరి వారంలో రావచ్చు |

2. చాలా మంది అభ్యర్థులు తమ సర్టిఫికేట్లు ఈ మెయిల్ ద్వారా లేదా పోస్టు ద్వారా దాఖలు చేస్తామని బోర్డును కోరుతున్నారు. నోటిఫికేషన్‌లో చెప్పిన మాదిరిగా పై పోస్టులన్నింటికి సర్టిఫికేట్ల వెరిఫికేషన్ అన్నది పిఎంటీ/పియిటి టెస్టుల సందర్భంగానే జరిగింది. నోటిఫికేషనులో స్పష్టంగా అభ్యర్థులు పిఎంటి/పియిటి టెస్టుల సమయంలో ఒరిజినల్ సర్టిఫికేట్లను, జిరాక్స్ కాపీల సెట్‌ను అధికారులకు అందజేయాలని చెప్పడం జరిగింది. సామాజిక కేటగిరీల్లో రిజర్వేషన్ కోరుకునే అభ్యర్థులకు కూడా ఇది వర్తిస్తుంది. నోటిఫికేషన్‌లో చెప్పినట్లు సాంఘిక రిజర్వేషన్లనేవి ఆంధ్రప్రదేశ్ స్థానిక అభ్యర్థులకు మాత్రమే వర్తిస్తాయి. ఈ వివరాలు నోటిఫికేషనులో స్పష్టంగా చెప్పడం జరిగింది. వెబ్‌సైటులో నోటిఫికేషను ఇంగ్లీషుతో పాటు తెలుగులో కూడా ఉంది. కాబట్టి అభ్యర్థులు తమ స్థానికతను రుజువుచేసే అవసరమైన సర్టిఫికేట్లను దాఖలు చేయవలసి ఉంటుంది.

3. బి.సి. అభ్యర్థులు రిజర్వేషన్ సదుపాయం పొందాలంటే నాన్ క్రీమీ లేయరు సర్టిఫికేటు దాఖలు చేయడం అవసరం. అభ్యర్థులకు పిఎంటి/పియిటి టెస్టులు ఎక్కడ జరిగాయో అక్కడి జిల్లా పోలీసు కార్యాలయంలోనే సర్టిఫికేట్లు దాఖలు చేయాలి. పోస్టు ద్వారా గాని, ఈ మెయిల్ ద్వారా గాని వచ్చిన సర్టిఫికేట్లను బోర్డు స్వీకరించదు. ఈ విషయమై వాస్తవాల నిర్ధారణ కోసం జిల్లా పోలీసు కార్యాలయాల నుంచి వచ్చిన సమాచారంపైనే పూర్తిగా ఆధారపడుతుంది. కాబట్టి సర్టిఫికేట్లకు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా అభ్యర్థులు సెలెక్షన్ జాబితా ప్రకటించకముందే జిల్లా పోలీసు కార్యాలయాన్ని సంప్రదించాలి. పిఎంటి / పియిటి టెస్టుల సందర్భంగా ఏదన్నా సర్టిఫికేటు దాఖలు చేయనట్లయితే, ఆ అభ్యర్థికి సంబంధిత కేటగిరిలో ప్రయోజనాలు పొందే అర్హత లేనట్లుగా భావించడం జరుగుతుంది. జిల్లా పోలీసు సూపరిండెంటు, డిఐజి సర్టిఫికేట్ల దాఖలులో ఆలస్యానికి కారణాల పట్ల సంతృప్తి చెందితే తప్ప అలాంటి అభ్యర్థికి అవకాశం ఉండదు. ఫలితాల వెల్లడి తర్వాత సర్టిఫికేట్లు దాఖలు చేయడానికి ఎవ్వరికీ ఎలాంటి పరిస్థితిలోను అస్సలు అవకాశముండదు.

అతుల్ సింగ్ ఐ.పి.యస్
చైర్మన్
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్